


# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 17 - ఏప్రిల్ - 2026

4 పేజీలు





## మొదటిసారిగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ (ఏప్రిల్ 1630) అమలు

**ప్రజలకు సులభమైన విధానం ద్వారా నమోదు అవకాశం**

**జిల్లా మొత్తం 42 చార్జ్‌లుగా విభజించి సమగ్ర వ్యవస్థ ఏర్పాటు**

**సిబ్బందికి బహుళ దశల్లో శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి**

**100% ఆన్‌లైన్ సెన్సస్ విధానం, మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరణ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**





**తిరుపతి, ఏప్రిల్ 16, మనం న్యూస్:** జిల్లాలో జరగబోయే 2026 -2027 సెన్సస్ ఆపరేషన్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం స్థానిక జిలా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 2026 -2027 సెన్సస్ కార్యక్రమంపై డీ ఆర్ ఓ నరసింహులు, మీడియా ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 2026-27 సెన్సస్ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర స్థాయిలో సెన్సస్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు చార్జ్ ఆఫీసర్లుగా పనిచేస్తున్నారన్నారు. జిల్లాను మొత్తం 42 చార్జ్‌లుగా విభజించినట్లు, ఇందులో 36 మండలాలు, 5 మున్సిపాలిటీలు మరియు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఒక ప్రత్యేక చార్జ్‌గా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి చార్జ్‌ను హౌస్ లిస్టింగ్ బ్లాక్స్‌గా విభజించి, ప్రతి బ్లాక్‌కు ఎన్యూమరేటర్లు, వారి పర్యవేక్షణకు సూపర్వైజర్లు నియమించబడినట్లు తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుండి ఎన్యూమరేటర్లకు తుది దశ శిక్షణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈసారి సెన్సస్ ప్రత్యేకతగా 100% ఆన్‌లైన్ విధానంలో నిర్వహించడం ముఖ్యాంశమని తెలిపారు. ఎన్యూమరేటర్లకు ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరణ జరుగుతుందని, దీని వలన సమయం ఆదా కావడంతో పాటు డేటా సేకరణ ఖచ్చితత్వం పెరుగుతుందని చెప్పారు.దేశంలోనే మొదటిసారిగా 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' విధానాన్ని మొదటిసారిగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ విధానం ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ముందుగానే తమ వివరాలను నమోదు చేయాలని కోరారు.మే 1 నుండి హౌస్ లిస్టింగ్ దశ ప్రారంభమవుతుందని, ఈ దశలో ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహాలకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని తెలిపారు. అనంతరం ఫిబ్రవరి 2027లో జనాభా లెక్కింపు రెండో దశగా నిర్వహించబడుతుందని చెప్పారు. సెన్సస్ ద్వారా సేకరించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఈ డేటాను ఎటువంటి సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయరని స్పష్టం చేశారు. సెన్సస్ డేటా ప్రభుత్వానికి విధానాల రూపకల్పనలో మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా నిజమైన వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని ప్రజలకు సెన్సస్ పై అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, మీడియా సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు.సుమారు 15 సంవత్సరాల తరువాత నిర్వహిస్తున్న ఈ సెన్సస్‌ను విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, అందరి సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## స్విమ్స్ హాస్పిటల్ నందు ఆప్తల్మాలజీ (కంటి వైద్య) విభాగంలో అత్యాధునిక పరీక్షలు మరియు శస్త్రచికిత్సలు





**తిరుపతి, మనం న్యూస్:** శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్ కు రాయలసీమ జిల్లాల నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండి కూడా పేషెంట్స్ స్విమ్స్ హాస్పిటల్ కు రావడం జరుగుతుందని, పేషెంట్స్ కు అనుగుణంగా కంటివైద్య విభాగం నందు అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలిపారు.కంటివైద్య విభాగాధిపతి డా. రమ్యదీప్తి గారు మాట్లాడుతూ.... తిరుమల తిరుపతి దేవస్థానముల సహాయంతో స్విమ్స్ హాస్పిటల్ నందు కంటివైద్య విభాగంలో అందుబాటులో ఉన్న అత్యాధునిక పరికరాలు మరియు ప్రత్యేక వైద్య సేవల వివరాలను వెల్లడించారు. సామాన్యులకు సైతం అత్యున్నత ప్రమాణాలతో కూడిన కంటి వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ సేవలను విస్తరించిందని తెలియజేసారు.కంటివైద్య విభాగంలో ఉన్న అత్యాధునిక సేవలుకంటిశుక్లం చికిత్స:రోగుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక శస్త్రచికిత్సలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.ఫాకో : అల్ట్రాసౌండ్ శక్తితో, కుట్లు లేని చిన్న కోత మరియు ఫాకోమెషిన్ ద్వారా చేసే ఆధునిక శస్త్రచికిత్స. దీనివల్ల రోగి త్వరగా కోలుకుంటారు.మాన్యువల్ ఎస్.ఐ.సి.ఎస్ : తక్కువ ఖర్చుతో అత్యుత్తమ ఫలితాలను ఇచ్చే సురక్షితమైన శస్త్రచికిత్స. A-స్కాన్ మరియు కెరాటోమెట్రీ: కంటిలో వేసే లెన్స్ పవర్ ను కచ్చితంగా లెక్కించే అత్యాధునిక పరికరాలు.గ్లాకోమా నిర్ధారణ మరియు చికిత్స: చూపును హరించే గ్లాకోమాను ముందుగా గుర్తించి చికిత్స అందించడానికి కింది సదుపాయాలు కలవు.విజువల్ ఫీల్డ్స్ : కంటి చూపు వ్యాప్తిని మరియు గ్లాకోమా తీవ్రతను పరీక్షించే విధానం. టోనోమెట్రీ : కంటిలోని ఒత్తిడిని కొలిచే పరీక్ష.ట్రాబెక్యులెక్టమీ : తీవ్రమైన గ్లకోమా సమస్య ఉన్నవారికి కంటి ఒత్తిడిని తగ్గించే శస్త్రచికిత్స.గ్లకోమా లో లేజర్ చికిత్సలు : : గ్లకోమా రకం,తీవ్రతను అనుసరించి Nd yag laser వంటి లేజర్ చికిత్సలు కూడా అందుబాటులో ఉన్నవి. రెటినా (నేత్ర పటలం) మరియు డయాబెటిక్ రెటినోపతి సేవలు: మధుమేహం (షుగర్) వల్ల కంటికి కలిగే నష్టాన్ని నివారించడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. షుగర్ వ్యాధి నియంత్రణ లో ఉన్నప్పటికీ చాలా కాలం నుండి ఉండటం వలన కంటి నరాలు దెబ్బ తినడం జరుగుతుంది. కావున షుగర్ వ్యాది కలిగిన ప్రతి ఒక్కరు అందుబాటులో ఉన్న డయాబేటిక్ రేటినొపతీ స్క్రీనింగ్ పరీక్షలను వినియోగించుకోగలరు. OCT (Optical Coherence Tomography): రెటినాను సూక్ష్మంగా పరిశీలించే స్కానింగ్ విధానం: ఇది డయాబెటిక్ రెటినోపతి మరియు ఇతర రెటినా వ్యాధుల ఇంకా నీటికాసుల వ్యాధుల నిర్ధారణకు అత్యవసరం.దీని ద్వారా సమస్యలకు తోలి దశలోనే గుర్తించిఆలస్యం లేకుండా తగు వైద్యం ఇవ్వడంజరుగుతుంది.దీ-స్కాన్: కంటి లోపలి భాగాలను అల్ట్రాసౌండ్ ద్వారా పరిశీలించే పరీక్ష.రెటినల్ లేజర్స్ రెటినాలో రక్తస్రావం లేదా రంధ్రాలు పడినప్పుడు లేజర్ ద్వారా చేసే చికిత్స. ఇంట్రావిట్రియల్ ఇంజెక్షన్స్ : రెటినా సంబంధిత వ్యాధుల చికిత్స కోసం నేరుగా కంటిలోకి ఇచ్చే ప్రత్యేక ఇంజెక్షన్లు.అసోసియేట్ ప్రొఫెసర్ డా. ప్రభంజన్ కుమార్మాట్లాడుతూ... స్విమ్స్ కంటివైద్య విభాగం నందు ప్రతిరోజు దాదాపు 150 వరకు ఓపిలు వస్తున్నాయని అదేవిధంగా నెలకు దాదాపు 100 ఆపరేషన్లు సైతం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్లన్నీ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ మరియు తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రాణధాన పథకాల ద్వారా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్. వి. కుమార్ మాట్లాడుతూ.... కంటివైద్య విభాగం నందు నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ రంగ సంస్థగా స్విమ్స్ ఈ అత్యాధునిక సేవలను అతి తక్కువ ఖర్చుతో సామాన్య ప్రజలకు అందిస్తోంది. అర్హులైన వారికి డా. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, కార్పొరేట్ సంస్థల ఇన్సూరెన్స్ స్కీమ్స్, ఆరోగ్య భద్రతల వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయని వీరికి ఉచిత వైద్య సేవలు అందిస్తామని, కంటి సంబంధిత సమస్యలు ఉన్నవారు స్విమ్స్ హాస్పిటల్ లోని ఆప్తల్మాలజీ (కంటి వైద్య) విభాగం నందు సంప్రదించగలరని తెలిపారు. కావున ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటి వైద్య విభాగపు విభాగపు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొలిట్ బ్యూరో సభ్యులుగా దగ్గుమళ్ళ ప్రసాదరావు ఎంపిక

**చిత్తూరు ఎంపీకి లభించిన అరుదైన గౌరవం**

**సేవా ప్రస్థానం నుంచి అత్యున్నత స్థాయికి ఎదుగుదల**



**చిత్తూరు -బంగారుపాళ్యం మే 16 మనం న్యూస్ :** రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు తెలుగుదేశం పార్టీ అత్యున్నత నిర్ణయాధికార మండలి అయిన పొలిట్ బ్యూరోలో స్థానం లభించింది. ఈ మేరకు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రకటించారు. రాజకీయాల్లో అనూహ్యంగా అడుగుపెట్టి, భారీ మెజారిటీతో ఎంపీగా విజయం సాధించిన దగ్గుమళ్ళకు ఈ పదవి దక్కడం విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. రాజకీయాల్లోకి అడిగిన ఐఆర్ఎస్ అధికారి ఆయన దగ్గుమల్ల ప్రసాదరావు మొదటిసారి చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా పోటీ చేసి భారీ మెజారిటీ గెలుపొందారు. ఆయన 2024 జూన్ 22న లోక్‌సభలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నియమితుడయ్యాడు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను జిల్లా ప్రజలు ముఖ్యంగా మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన పార్లమెంటు వేదికగా ప్రశ్నించారు. మొట్టమొదటిసారిగా పార్లమెంటేరియన్ గా ఎన్నికైనా, తన ప్రతిభ చేత పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మన్ననలు చూరగున్నారు. పార్టీలో పొలిట్ బ్యూరో అనేది అత్యున్నత స్థాయి నిర్ణయక వేదికగా పరిగణించబడుతుంది. పార్టీ విధానాలు, రాజకీయ వ్యూహాలు, ఎన్నికల నిర్ణయాలు వంటి కీలక అంశాలన్నింటినీ ఈ మండలి నిర్ణయిస్తుంది. అలాంటి ప్రతిష్టాత్మక వేదికలో దగ్గుమల్ల ప్రసాదరావు చోటు సంపాదించడం ఆయన రాజకీయ ప్రస్థానానికి పెద్ద మైలురాయిగా నిలిచింది. దగ్గుమళ్ళ ప్రసాదరావు రాజకీయాల్లోకి వచ్చిన తీరు విశేషమైనది. సుదీర్ఘకాలం ఆదాయపు పన్ను శాఖలో ఉన్నతాధికారిగా సేవలందించిన ఆయన, హైదరాబాద్ నుంచి పూణే వరకు పలు కీలక కేంద్రాల్లో పనిచేశారు. హోదా, ఆర్థికంగా ఎలాంటి కొరతలేని పరిస్థితుల్లోనూ, ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. చిన్ననాటి నుంచే సేవాభావం కలిగిన ఆయన, స్వగ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం, లైబ్రరీ ప్రారంభించడం, పేదలకు ఆర్థిక సహాయం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక సేవలో మునిగిపోయారు. రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన లేకపోయినా, ప్రజలకు మరింత విస్తృత స్థాయిలో సేవ చేయాలంటే రాజకీయ రంగమే సరైన వేదిక అన్న భావన ఆయనలో బలపడింది. పార్టీ ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరించిన దగ్గుమళ్ల, చివరికి చంద్రబాబు నాయుడు విజన్‌కి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరారు. మొదట బాపట్ల నుంచి పోటీ చేయాలనుకున్నా, పార్టీ నిర్ణయంతో చిత్తూరు పార్లమెంట్ స్థానం నుంచి పోటీకి దిగారు. చిత్తూరు ఆయనకు కొత్త ప్రాంతం.నాయకులు, ప్రజలు ఎవరూ పరిచయం లేని పరిస్థితుల్లోనే ఆయన ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే సమస్యలను లోతుగా అధ్యయనం చేసి రూపొందించిన స్పష్టమైన ఎన్నికల ప్రణాళిక ఆయనకు పెద్ద బలమైంది. విద్య, తాగునీరు, పరిశ్రమలు, రైతు సంక్షేమం వంటి అంశాలను ప్రధానంగా తీసుకుని ప్రజల్లోకి వెళ్లడంతో విపరీతమైన ఆదరణ లభించింది. చివరకు ఆయన రెండు లక్షల 20 వేల పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి రికార్డు సృష్టించారు.ఎంపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా దగ్గుమళ్ల తన చురుకుదనాన్ని కొనసాగిస్తున్నారు. పార్లమెంట్‌లో చిత్తూరు అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా మామిడి రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. టీటీడీ ద్వారా మామిడి గుజ్జు కొనుగోలు చేయాలన్న అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఇదే సమయంలో పాకాల కాట్పాడి రైల్వే లైన్ వేగవంతం, గ్రామీణ రహదారుల నిర్మాణం, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై గట్టిగా వాదించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళాల నిర్వహణ, పరిశ్రమల స్థాపన వంటి అంశాలను ముందుకు తెచ్చారు. మహిళా సాధికారత విషయంలో స్వయం సహాయక సంఘాలకు మరింత ఆర్థిక బలం కల్పించాలని పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ఇక టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడిగా దగ్గుమళ్ళ పై మరింత బాధ్యతలు పడనున్నాయి. ఈ మండలి పార్టీకి థింక్ ట్యాంక్ లాంటిది. ప్రభుత్వ విధానాలపై పార్టీ వైఖరిని నిర్ణయించడం, ఎన్నికల వ్యూహాలను రూపొందించడం, ఇతర పార్టీలతో పొత్తులపై తుది నిర్ణయాలు తీసుకోవడం వంటి కీలక బాధ్యతలు ఈ కమిటీదే.

పార్టీ మేనిఫెస్టో రూపకల్పన నుంచి రాజకీయ మార్గదర్శకత్వం వరకు ప్రతి అంశంలో పొలిట్ బ్యూరో కీలక పాత్ర పోషిస్తుంది. పార్టీ క్రమశిక్షణను కాపాడటం, జిల్లాల వారీగా పార్టీ బలోపేతానికి మార్గనిర్దేశం చేయడం కూడా ఈ మండలి బాధ్యతల్లో భాగం. ముఖ్యంగా అధినేతకు సలహాలు ఇవ్వడంలో పొలిట్ బ్యూరో కీలకంగా వ్యవహరిస్తుంది. అందువల్ల ఈ కమిటీలో చోటు దక్కడం అంటే పార్టీలో అత్యున్నత గౌరవంగా భావిస్తారు. దగ్గుమళ్ళ ప్రసాదరావు వంటి కొత్త నాయకుడికి ఇలాంటి ప్రతిష్టాత్మక బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ ఆయన పై ఉన్న నమ్మకాన్ని వ్యక్తం చేసినట్టే. రాజకీయాల్లో అనుభవం తక్కువగా ఉన్నప్పటికీ, పరిపాలనా అనుభవం, సేవా దృక్పథం, ప్రణాళికాబద్ధమైన ఆలోచన ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. భారీ మెజారిటీతో గెలిపించిన చిత్తూరు ప్రజలకు కృతజ్ఞతగా, వారి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని దగ్గుమళ్ళ ఇప్పటికే ప్రకటించారు. తాగునీటి సమస్య, నిరుద్యోగం, రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తానని తెలిపారు. ఇప్పుడీ పొలిట్ బ్యూరో సభ్యత్వం ఆయనకు మరింత రాజకీయ బలం ఇవ్వనుంది. చిత్తూరు వాణిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత బలంగా వినిపించే అవకాశాన్ని కల్పించనుంది. సాధారణ సేవా కార్యక్రమాలతో ప్రారంభమైన దగ్గుమళ్ళ ప్రస్థానం, ఇప్పుడు టిడిపి అత్యున్నత వేదిక వరకు చేరడం ఆయన కృషి, నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

## పిల్లలకి మంచి పౌష్టికాహారం ఇవ్వాలి.

**స్వరూప రాణి**



**పీలేరు ఏప్రిల్ 16 మనం న్యూస్ :** పీలేరు ఎర్రంరెడ్డిగుట్ట అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ - పక్వాడ ఐ సి డి ఎస్ పర్యవేక్షకురాలు స్వరూప రాణి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంకు అంగన్వాడి కేంద్రంలోని లబ్ధిదారులు పిల్లల తల్లులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సరూప రాణి మాట్లాడుతూ పిల్లల్లో ఎదుగుదలపూర్తిగాఆరు సంవత్సరాల వయసు లోపల ఎక్కువగా జరుగుతుందని పిల్లలకి ప్రతినెలఅంగన్వాడి కేంద్రంలో బరువుఎత్తు చూసుకొని మంచి పౌష్టికాహారాన్ని ఇవ్వాలని, గర్భవతులు బాలింతలు మంచిఆహారంతీసుకొని ఆరోగ్యంగా ఉండాలని పిల్లలకుమొబైల్ ఇవ్వరాదని దీనివలన పిల్లలు చాలావరకు డిప్రెషన్ లోనవుతారని వాళ్లకి ఎదుగుదలకు కూడా ఆటంకం కలుగుతుందని పిల్లల పర్యవేక్షణలోతల్లిదండ్రుల పాత్ర ఎంతైనాఉందని తెలిపారు. సమాజంలో మంచిభావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రతి తల్లిదండ్రి పిల్లలపై శ్రద్ధ పెట్టి వారిని మంచి మార్గంలో నడిపించాలని సూచనలు ఇచ్చారు. నేటి బాలలే రేపటి పౌరులని తెలియజేసి తల్లిదండ్రుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సమావేశంలో అంగన్వాడి కార్యకర్తలు లీల, లక్ష్మీదేవి కళావతి, చిన్నమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేశ్ ను కలిసిన టిడిపి నాయకుడు గుంటూరు మురళి



**పూతలపట్టు ఏప్రిల్ 16 (మనం న్యూస్) :** విద్యాశాఖ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబును బుధవారం పూతలపట్టుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు మురళి మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన బుధవారం ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బుధవారం మంత్రి నారా లోకేష్ బాబు చంద్రగిరి పర్యటనకు హాజరైన విషయం అందరికీ తెలిసింది ఎయిర్పోర్ట్ నందు మంత్రి నీ కలిసినట్లు తెలిపారు మంత్రి సానుకూలంగా స్పందించి పార్టీ యొక్క విషయాలను అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపట్టాలని అని అందుకు ప్రచార ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు తెలుగుదేశం పార్టీ మద్దతుదారులే గెలు పొందడానికి ప్రతి ఒక నాయకులు కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు కార్యకర్తలే పార్టీకి దేవుళ్ళతో సమానమని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడానికి కష్టపడి పని చేయాలని సూచించారు తెలిపారు మాట్లాడడం కోసం మంత్రి ఒక్క నిమిషం సమయం కేటాయించినందుకు చాలా సంతోషకరమైన విషయమని అన్నారు మాట్లాడడం కోసం అవకాశం ఇచ్చినమంత్రి నారా లోకేష్ కుప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు అదేవిధంగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు.




**తిరుమల, ఏప్రిల్ 16,మనం న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.గురువారం ఉదయం వీఐపీ విరామ సమయంలో చాగంటి కోటేశ్వరరావు,ఎల్.వి. సుబ్రహ్మణ్యం,బ్యాడ్మింటన్ క్రీడాకారిణ పి.వి. సింధు వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా పి.వి. సింధు మాట్లాడుతూ.. రాబోయే అంతర్జాతీయ టోర్నమెంట్లలో తాను విజయం సాధించాలని శ్రీవారిని మొక్కకున్నట్లు తెలిపారు.

## కానిపాకం దేవస్థానం హుండీ ఆదాయం1,41,68,226 రూపాయలు



**పూతలపట్టు కాణిపాకం ఏప్రిల్ 16 మనం న్యూస్ :** శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం 21 రోజులు రాబడిన హుండీ ఆదాయం1,41,68,226 లక్షల రూపాయలు వచ్చినట్లు కాణిపాకం ఆలయ ఈవో పెంచల కిషోర్ గురువారం తెలిపారు బంగారం :-32.గ్రాములు వెండి :- 1. కిలో 420. గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా -8,449 రూపాయలు. నిత్య అన్నదానం హుండీ ద్వారా - 1,45,499/ రూపాయలు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు 2 చెక్కులు - 7,13,202 రూపాయలు, ఫారిన్ కరెన్సీ యు.ఎస్.ఎ- 169. డాలర్స్ ఆస్ట్రేలియా 75. డాలర్స్ కెనడా 5. డాలర్స్ ఇంగ్లాండ్ 110. ఫౌండ్స్ యూఏఈ -330. డ్రైహన్స్ సౌదీ 1,110 రాయల్ ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు,దేవస్థానం చైర్మన్ శ్రీ మణి నాయుడు డిఈఓ సాగర్ బాబు, చిత్తూరు అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, ఏఈఓలు - ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు,హరి మాధవరెడ్డి, ప్రసాద్, ధనపాల్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు - కోదండపాణి, శ్రీధర్ బాబు, బాల రంగస్వామి, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామిని దర్శించుకున్న వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి కరణం మల్లేశ్వరి



**పూతలపట్టు కానిపాకం ఏప్రిల్ 16 మనం న్యూస్ :** శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి వారిని వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి కరణం మల్లేశ్వరి గురువారంస్వామివారినిదర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు మరియు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో టెంపుల్స్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు ఉన్నారు.

## ఇంటింటికి వెళ్లి జనగణపై ప్రజలకు అవగాహన కల్పించండి

### తాసిల్దార్ రమేష్ బాబు




**పూతలపట్టు ఏప్రిల్ 16 మనం న్యూస్ :**ప్రతి ఇంటికి వెళ్లి జనగణపై ప్రజలకు అవగాహన కల్పించాలని పూతలపట్టు తాసిల్దార్ రమేష్ బాబు కోరారు. పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశం హాలులో జనాభాలెక్కల పై గురువారం ట్రైనింగ్ క్లాసులు రెండో రోజు నిర్వహించారు శిక్షణ కార్యక్రమంలో విన్యుమరేషన్ సూపర్వైజర్లకు ట్రైనింగ్ క్లాసులు నిర్వహించడం జరిగింది 2027 సంవత్సరంమే 1 తేదీ నుండి 31వ తేదీ వరకు జనాభా లెక్కల కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించి ఒకటో తేదీ నుంచి జనాభా లెక్కల కార్యక్రమం నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబుఎంపీడీవో నాగరాజ్ ఏ ఏ ఓ ప్రసన్నకుమార్ ఏ ఎస్ ఓ లు ఎంఈఓ వాసుదేవ రెడ్డి మధుసూదన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ మండల బూత్ కన్వీనర్ గా పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డి నియామకం



**పీలేరు ఏప్రిల్ 16 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకొని కే.వీ. పల్లి మండల బూత్ కన్వీనర్గా సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ని నియమిస్తున్నట్లు గురువారం పార్టీ ప్రతినిధులుఅధికారికంగా ప్రకటించారు.పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, క్షేత్రస్థాయిలో ప్రజలతో ఉన్న సంబంధాలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మనం న్యూస్ తో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిధున్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి,పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డికి, హరీష్ రెడ్డి హరిప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలలో మంగళ్ విద్యాలయం విద్యార్థులు 100% ఉత్తీర్ణత




**పూతలపట్టు ఏప్రిల్ 16 మనం న్యూస్ :** పూతలపట్టు మండలం, పేటమిట్టలోని మంగళ్ విద్యాలయం 2026 ఏప్రిల్ 15న విడుదలైన సీబీఎస్ఈ 10వ తరగతి బోర్డు ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి 100% ఉత్తీర్ణత సాధించి మరోసారి తన విద్యా నాణ్యతను నిరూపించుకుంది. అని పాఠశాల ప్రిన్సిపాల్ ధనుంజయ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల నిబద్ధత, పాఠశాల అమలు చేస్తున్న సమగ్ర విద్యా విధానం ఈ విజయానికి బలమైన పునాది అయ్యాయి. ఈ ఫలితాలు పాఠశాల నిరంతర నాణ్యమైన విద్యకు ప్రతీకగా నిలిచాయి. ఉన్నత ప్రతిభావంతులు మొదటి స్థానం: పి. చిరు చరన్ 483/500, రెండవ స్థానం: యం. గురు సాయి రెడ్డి 482/500, మూడవ స్థానం: ఎ.రోషితా రెడ్డి 478/500, నాలుగవ స్థానం: వి. మౌనిక 477/500, ఐదవ స్థానం: పి. గుణదీప్ రెడ్డి 476/500, ప్రత్యేక ప్రతిభ: పి. చిరు చరన్ వి. మౌనిక తెలుగు విషయంలో 100/100 మార్కులు సాధించి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా అమరరాజ విద్యాసంస్థల వ్యవస్థాపకులు గల్లా రామచంద్ర నాయుడు గల్లా అరుణ కుమారి రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్ లు విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. ధనంజయ నాయుడు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇలాంటి విజయాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

## బీసీ సెల్ కార్యదర్శిగా సురేష్



**సోమల ఏప్రిల్ 16 మనం న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా బీసీ సెల్ విభాగం కార్యదర్శిగా కందూరు కు చెందిన గాలి సురేష్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు ఆయన గురువారం నియామక పత్రం అందుకున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలక సభ్యునిగా పనిచేస్తూ ఉండడంతో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీపీ మిథున్ రెడ్డి లు ఈ నియామకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియమించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞలు తెలుపుతూ పార్టీని జిల్లా వ్యాప్తంగా మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సురేష్ నియామకం పట్ల పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలువురు కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు.

## సిఎంసి డాక్టర్లచే మహిళలకు క్యాన్సర్ పై వైద్య సలహాలు



**పూతలపట్టు ఏప్రిల్ 16 మనం న్యూస్ :** వేలూరు సిఎంసి డాక్టర్లచే గురువారం 34 సంవత్సరాల పైబడినమహిళలకు క్యాన్సర్ పైవైద్య సలహాలు ఇచ్చారు పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా టీ బి అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ జిల్లా వ్యాధి నిరోధక అధికారి డాక్టర్ హనుమంత్ రావ్ విజిట్ సేసి ఫిల్డ్ సిబ్బందికి సిఎంసీ వేలూరు డాక్టర్స్ ఎక్కడికి వచ్చి 34 సంవత్సరాల పైన ఉన్న స్రిలకు కాన్సర్ కు సంబంధించి అన్ని టెస్ట్ లు చేసి కావలసిన వైద్య సలహాలు సూచనలు ఇచ్చారు పాజిటివ్ వచ్చిన వారికి ట్రీట్ మెంట్ కూడా ఉచితంగా సేస్తారని మండలం లో 400 మందికి తక్కువ కాకుండా టెస్ట్ లు సేయించాలని ప్రతి మంగళవారం శుక్రవారం వస్తారని ప్రజలకు సమాచారం అందించాలని వారు కోరారు వైద్య క్యాంపు ను వినియోగించు కోవాలని తెలిపారు అదే విదంగా టీ బి ఎక్కువ గల ఏరియా లో 14 సంవత్సరాలనుండి అందరికి ఎక్స్రేలు తీస్తారని తెలిపారు ఈ సమావేశం లో డాక్టర్ వినయ్ కుమార్ డాక్టర్ జస్వంత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ హెల్త్ సూపర్ వైజర్స్ నూర్జహన్ ధర్మేంద్ర తలుపులనేనిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం ఎల్ హెచ్ పి ఎస్ ఆరోగ్య కార్యకర్తలు హాజరైనారు

## శివ నామస్మరణలతో సోమల పురవీధులు





**సోమల ఏప్రిల్ 16 మనం న్యూస్ :** సోమల పురవీధులు శివనామస్మరణలతో మార్మోగుతున్నాయి. స్థానిక నడివీధిలో వెలసిన శ్రీ పార్వతీ దేవి సమేత స్వయంబేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడవరోజు గురువారం ఉభయదారులచే స్వామివారికి ఉదయం అభిషేక పూజలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. నైవేద్యం పెట్టి మహా మంగళహార సమర్పించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. రాత్రి వృషభ వాహనంపై శ్రీ పార్వతీదేవి సమేత స్వయంబేశ్వర స్వామిని మాడావీదులలో ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద స్వామివారికి టెంకాయలు కొట్టి కర్పూర హారతులు సమర్పించారు. ఊరేగింపులో ఏర్పాటు చేసిన బాణాసంచా పేలుళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. నేడు కళ్యాణం:- శుక్రవారం రాత్రి ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త మండలి అధ్యక్షుడు సోమశేఖర్ రాయల్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి రూ. 5 లక్షలు జీవన సురక్ష బీమా చెక్కు పంపిణీ.




**రామచంద్రపురం, ఏప్రిల్ 16 మనం న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లెక్కల రామ్మూర్తి భార్య లెక్కల శశికళకు ఎస్ జి బి సురక్ష బీమా రూ. 5 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. బుధవారం కుప్పం బాదూరులోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రీసన్ మేనేజర్ కామేశ్వరరావు, కుప్పం బాదూరు బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు, యూనివర్సల్ సోంపో బీమా ప్రతినిధి హేమాద్రిలు నామినీకి బీమా చెక్కును అందజేశారు. గతంలో సప్తగిరి గ్రామీణ బ్యాంక్, యూనివర్సల్ సోంపో బీమా కంపెనీల ఒప్పందం మేరకు ఖాతాదారుల నుండి ఎస్ జి బి సురక్ష బీమా ను లెక్కల రామ్మూర్తిచే చేయించారు . ఎస్ జి బి సురక్ష పాలసీదారుడైన లెక్కలు రామ్మూర్తి పాలసముద్రం వద్ద 13/5 /2025 సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ సందర్భంగా ఏపీ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రమాద బీమా మృతుని కుటుంబాన్నికి ఆర్థిక భరోసాను కల్పించడమే కాకుండా ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయపడిందని అన్నారు. ప్రతి ఒక్కరికి భీమానే..... ఒక ధీమా అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, అటల్ పింఛన్ యోజన పథకాలలో బీమా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## జనగణను సమగ్రంగా నిర్వహించండి

### తహాశీ ల్దార్ యు. మధుసూదన్ రావు




**రామచంద్రపురం :** జాతీయ జనగణను సమర్థవంతంగా నిర్వహించాలని తహాశీల్దార్ యు మధుసూదన్ రావు అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశపు మందిరంలో జనగణన పై ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణలో కుటుంబాల సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలన్నారు. ప్రతి ఎన్యూమరేటర్లు మొదట ఇండ్ల గణన చేయాలన్నారు. జన గణనపై ఏవైనా అనుమానాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1855 నంబర్కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. ఫీల్డ్ ట్రైనర్ లు పివీఎస్ ఎన్ రాజు, బి గుర్రప్పలు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు మొదట ఇండ్లగణన, స్వీయ జనగణన ఎలా చేయాలన్న దానిపై సమర్థవంతమైన శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ అమృత, డిప్యూటీ ఎంపీడీవో ( స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డ్) తేజోవతి, డి చంద్రకళ, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## గుడి మాన్య భూములను అడిగిందానికి అర్చకులు డి.మంజునాథ పై దౌర్జన్యం చేయడమా.

### మందుని నానాభూతులతో మాట్లాడము మానుకోవాలి.

### అర్చకులు గుడిని మింగేస్తున్నారు ...



**బంగారుపాలెం, ఏప్రిల్ 16 ఆంధ్ర మనం న్యూస్ :** పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలోని మొగిలి ఆలయంలో గుడి భూములను అర్చకులు మింగేస్తున్నారని. ది మంజునాధు. గత వారంలోజిల్లా కలెక్టర్ కు. ఎండోమెంట్ అధికారులకు. వినతిపత్రం ద్వారా తెలియచేసేందుకు. గ్రామస్తులు అర్చకులు. మంజునాథ పై అర్చకులు లేనిపోని మాటలతో ఏం చేస్తున్నారు అని. వాళ్ళ తల్లి సర్పంచ్ గా ఉన్నప్పుడు గుడికి సేవ చేసినదని అన్నారు. అలాగే శీను ఫుడ్ ఫ్యాక్టరీ వాళ్ళు 35% శాతం. పంచాయతీ విధులకు వాడుకున్నాం. 65% గవర్నమెంట్ కు కట్టమని అన్నారు. వాటి కూడా బిల్లునని అన్నారు. మా తాత తాతకునుండి నాకు ఈ ఆస్తి ఉందని మీడియా మొహంగా తెలియజేశారు. దేవరకొండలో ఆదాయం కూడా ఖర్చులు పెట్టి లెక్కలు నాగరాజ అతను బ్యాంకులో డిపాజిట్ గా చూపించి నాకు లెక్కలు ఇచ్చారని తెలిపారు. పాతకసులంతా మనసులో పెట్టుకుని గంగాధరం గురుకుల. వారి కుటుంబ సభ్యులు వారి కుటుంబ సభ్యులు నాపై నా కుటుంబ పై లేనిపోని మాటలు చెప్పి నన్ను విమర్శించడం మానుకోవాలని మీడియా ముఖముగా తెలియజేశారు గుడిలో భూములు గురించి అడిగితే ఏదేదో తప్పుడు సమాచారం ఇవ్వడము మంచిది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పడకండి.

## వేలంలో చెంబకూరు గ్రామపంచాయితీ కి 35 వేల ఆదాయం



**రామసముద్రం, ఏప్రిల్ 16 మనం న్యూస్** :వేలంలో చెంబకూరు గ్రామపంచాయతీకి వారపు సంత,దినసరి మార్కెట్,బస్టాండ్ గేటుకు వేలంపాట ద్వారా 356998 రూపాయలు ఆదాయం రామసముద్రం మండలం చంబకూరు గ్రామపంచాయతీలో గురువారం పంచాయతీ కార్యదర్శి రెడ్డిశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో క్రిష్ణవేణి ఆధ్వర్యంలో వారపు సంత, దినసరి మార్కెట్, బస్టాండ్ గేట్ కు బహిరంగ వేలం పాట నిర్వహించగా వారపు సంత దినసరి మార్కెట్ కు 2,89,430 రూపాయలు, బస్టాండ్ గేటుకు 67,568 రూపాయలు కలిపి మొత్తం 356,998 రూపాయలు ఆదాయం వచ్చింది. ఈ వేలం పాటలో ముగ్గురు పాల్గొనగా హెచ్చు పాట దారునిగా దిన్నిమీద హరిజనవాడ గ్రామానికి చెందిన గొర్రెల శంకర హెచ్చు పాటదారునిగా నిలిచి హక్కులు పొందారు.

## స్విమ్స్ - శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ గా డావకొండగుంట నాగరాజ్



**తిరుపతి, ఏప్రిల్ 16 , మనం న్యూస్:** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు ఈ రోజు 16.04.2026వ తేది గురువారం సాయంత్రం 4.00 గంవలకు స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ గా కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డావ కొండగుంట నాగరాజ్ భాధ్యతలు స్వీకరించారని స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డావ రామ్ తెలియజేశారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డావ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ.... ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న డావ ఉషాకళావత్ ఎస్వచ్ఛంద పదవీ విరమణ తీసుకోవడం వలన ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ గా కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డావకొండగుంట నాగరాజ్ గారిని నియమించడం జరిగిందని తెలిపారు. డా. ఉషాకళావత్ వృత్తి యందు నిబద్ధతతో పనిచేసి స్విమ్స్ కు మంచి పేరు తెచ్చారని, వీరి సేవలు మరువలేమని కొనియాడారు.

## ఏప్రిల్ 25, 26న ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీ బీజేప (ఎలక్ట్రానిక్ మీడియా) అన్నమయ్య జిల్లా ఎన్నికలు.




**తిరుపతి, ఏప్రిల్ 16 , మనం న్యూస్:** ఏప్రిల్ 25 26 తేదీల్లో మదనపల్లి లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ (ఎలక్ట్రానిక్ మీడియా) అన్నమయ్య జిల్లా కార్యవర్గ ఎన్నికలు నిర్వహించబడతాయని ఏపీడబ్ల్యూజేఎఫ జిల్లా కన్వీనర్ జి.రమేష్ బాబు ఏపీ బిజే ఏ(ఎలక్ట్రానిక్ మీడియా) జిల్లా కన్వీనర్ వి. రెడ్డి ప్రసాద్ లు తెలిపారు. ఈ మేరకు మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన జిల్లా కార్యవర్గం నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులుగా కె.మంజునాథ్, ఎన్ మోహన్ లను జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఏప్రిల్ 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుంది. ఏప్రిల్ 24న ఎన్నికల జాబితా ప్రచురణ, ఏప్రిల్ 25 ఉదయం పదిగంటల నుండి 12 గంటల వరకు నామినేషన్ ప్రక్రియ జరుగుతుంది. ఏప్రిల్ 25న 12 గంటల నుంచి 1:00 వరకు నామినేషన్ల పరిశీలన, మధ్యాహ్నం ఒంటిగంట నుండి నాలుగు గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుంది. ఏప్రిల్ 25న సాయంత్రం ఐదు గంటలకు పోటీలోని అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తారు. ఏప్రిల్ 26న ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు ఎన్నికలు అనంతరం ఓట్ల లెక్కింపు ఫలితాలు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం మదనపల్లి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నిర్వహించబడుతుంది. జిల్లా కన్వీనింగ్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాయలసీమ జిల్లాల ఇన్చార్జి కవరకుంట్ల జయరాజ్. చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు జాకీర్ హుస్సేన్, కో కన్వీనర్లు. రామకృష్ణ రెడ్డి, లోకనాథ రెడ్డి, వీ. శ్రీనివాసులు నాయుడు, షేక్ సలీం బాషా, పి.ఏ. హిదాయతుల్లా (అప్పా), రషీద్, శ్రీనివాసులు, రమణ లు పాల్గొంటారు.

## స్వీయగణనతో స్పష్టమైన సమాచారం నమోదు చేయవచ్చు.

### కమిషనర్ ఎన్. మౌర్య.





**తిరుపతి, ఏప్రిల్ 16 , మనం న్యూస్:** జనన గణన 2027 లో స్వీయగణన (ూవశ్రీట జుఅబఎవతీఖఱశీఅ) చేసుకోవడం వలన స్పష్టమైన సమాచారాన్ని మీరే స్వయంగా ఆన్లైన్ నమోదు చేసుకోవచ్చునని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు తెలిపారు. గురువారం స్వీయగణన (ూవశ్రీట జుఅబఎవతీఖఱశీఅ) విధానం పై కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. జనన గణన 2027 ను ప్రభుత్వం పక్కాగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మే 1వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జనన గణన ను ఎన్యుమరేటర్లు నిర్వహిస్తారని తెలిపారు. ఒవ.ఖవఅంబం.స్త్రశీజ.అఅ ద్వారా స్వీయ గణనను సులభంగా చేయవచ్చునని తెలిపారు. మీరే స్వయంగా సమాచారాన్ని ఆన్లైన్లో స్పష్టంగా నమోదు చేసేందుకు వీలుంటుందని తెలిపారు. మీ సమాచారాన్ని ఐదు స్టెప్పుల్లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మీ సమాచారం అంతా నమోదు చేసిన తరువాత వచ్చే ఒక యూనిక్ కోడ్ స్క్రీన్ షాట్ తీసుకోవాలని తెలిపారు. మే నెలలో మీ వద్దకు వచ్చే మా ఎన్యుమరేటర్లకు కోడ్ చూపితే జననగణన సులభతరం అవుతుందని తెలిపారు. జననగణన చేసేందుకు నగరపాలక సంస్థ పరిధిలో 570మంది ఎన్యుమరేటర్లు, 75 మంది సూపర్ వైజర్లను నియమించి, శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు మా అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. కమిషనర్ తో పాటు అదనపు కమిషనర్ శారదా దేవి, ఉన్నారు.

## టాటా సంజీవని ప్రాజెక్టుపై క్షేత్రస్థాయి అవగాహన

### పీహెచ్సీల తనిఖీ చేసిన కడ పీడి వికాస్ మర్మత్



**శాంతిపురం మండలం ఏప్రిల్ 16 మనం న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రూపొందించిన 'టాటా సంజీవని' ప్రాజెక్టు ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాంతిపురం మండలం లోని శాంతిపురం పి హెచ్ సి మరియు రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కడ పీడీ శ్రీ వికాస్ మర్మత్ సందర్శించారు.పీహెచ్సీలలోని రిజిస్టర్లు, మందుల నిల్వలు మరియు రోగులకు అందుతున్న సౌకర్యాలను అధికారులు పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.డాక్టర్లు మరియు పారామెడికల్ సిబ్బందితో మాట్లాడి, ఆసుపత్రులకు కావాల్సిన అదనపు వసతులు లేదా ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తక్షణమే పరిష్కరించాల్సిన అంశాలను నోట్ చేసుకున్నారు.సీఎం ఆలోచన మేరకు హెల్త్ సిస్టమ్లో విప్లవాత్మక మార్పులు తెస్తున్న 'టాటా సంజీవని' ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను వివరించారు. టెక్నాలజీ సాయంతో ఇంటి వద్దకే మెరుగైన వైద్యం అందించే ఈ విధానంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్థానిక మరియు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. టాటా సంజీవని ప్రాజెక్ట్ గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, అందరికీ వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులు . లారీ . కారు డ్రైవర్లు షిప్ బెల్టు హెల్మెట్ ధరించండి అవగాహన కల్పిస్తున్న సిఐఎస్ఐలు





**బంగారు పాల్యం ఏప్రిల్ 16 మనం న్యూస్.** బంగారుపాలి మండలంలోని గురువారం బంగారుపాలెం మండల సీఐ కత్తి శ్రీనివాసులు. ఎస్సై ప్రసాద్. ఏఎస్ఐ రెడ్డప్ప. పోలీస్ సిబ్బంది. బంగారుపాలెం మండలంలోని హైవేలో కారు నడుపు వాహనదారులు. దివ్య చక్ర వాహనం దారులు. లారీ డ్రైవర్లు. షీట్ బెల్ట్. హెల్మెట్ ధరించాలని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ బెంగళూర్ చెన్నై జాతీయ రహదారి అతివేగం వెలరాదని. డ్రైవర్లకు అవగాహన సదస్సు కల్పించారు. అతివేగముగా వెళితే ప్రమాదాలు జరుగుతుందని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు

## విద్యార్థులకు టోపీలు వితరణ - రోహిత్ బాబు





**తిరుపతి ఏప్రిల్ 16 మనం న్యూస్ :** భగభగ మండుతున్న భానుడి వేడికి ఉపసమానంగా విద్యార్థులకు బీసీ నాయకులు జగన్నాథం కుమారుడు రోహిత్ బాబు విద్యార్థులకు ఫ్రూట్ జూస్,టోపీలను వితరణ చేశారు. గురువారం మున్సిపల్ పార్కు వెనకాల ఉన్న కార్య కాలనీలో గల గృహ ప్రవేట్ స్కూల్లో ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఫ్రూట్ జ్యూస్ లు , టోపీలను రోహిత్ బాబు తండ్రి టిడిపి బీసీ నాయకులు జగన్నాథం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు . ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు రోహిత్ బాబును అభినందించి తాను 10వ తరగతి పరీక్ష రాసి తనలాగే విద్యార్థులు మండుతున్న ఎండలకు విద్యార్థులు నిరసించపోకుండా విసుగు లేకుండా విద్యను అభ్యసించేందుకు విద్యార్థి విద్యార్థులకు చేస్తున్న సహాయం ఉపాధ్యాయులు రోహిత్ బాబు ఈనెల 10వ తరగతి పరీక్షల్లో ప్రత్యేకత సాధించే మంచి మార్కులు సాధించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో చిన్నబ్బ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపు కోసం అహర్నిశలుగా కృషి చేస్తా.. అధ్యక్షుడు బెల్లంకొండ మురళి

**-టిడిపితోనే భవిష్యత్తు -సింగిల్ విండో చైర్మన్ ముత్తం ప్రభాకర్**

**- మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా పలువురుకి ప్రశంసా పత్రాలు అందుకున్న వైనం**




**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 14 మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలుగా కృషి చేస్తానని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో తిరుపతి పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న గొట్టిగల్లు సింగల్ విండో చైర్మన్ ముత్తం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడిగా ఉన్నందుకు తమకెంతో గర్వకారణం అన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు ఆర్ వి రమణ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేస్తానన్నారు. సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తానని అన్నారు. అనంతరం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి వ్యక్తికి సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ అవార్డు గ్రహీతలను పార్టీ శ్రేణులు అభిమానులు అభినందించారు.

## నేడు ఎమ్మెల్యే మురళీమోహన్ తవణంపల్లి బంగారుపాలెం మండలాల్లో ప్రకటన



**బంగారుపాలెం ఏప్రిల్ 16 మనం న్యూస్.** నేడు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ బంగారుపాలెం మండలం తవణంపల్లి మండలం మండలాల్లో ప్రకటిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. శుక్రవారం తవణంపల్లి మండలం నందు పూతలపట్టు నియోజకవర్గ గౌ. శాసనసభ్యులు డా. కలికిరి మురళీమోహన్ పర్యటన వివరములు: ఉ.8.00 గం. లకు తవణంపల్లి మండలం, ఎగువ మోదలపల్లి పంచాయతీ, గోపాల మిత్ర సెంటర్ నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ, బంగారుపాలెం వారి ఆధ్వర్యంలో పశు సంవర్థక శాఖ వారిచే నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరం ఉ. 10:00 గంటలకు ప్రజాదర్బార్, మండల పరిషత్ కార్యాలయము, తవణంపల్లి. ప్రజా దర్బార్ నందు ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసే అవకాశం, సమస్యలకు తక్షణ పరిష్కార మార్గాల మీ సమస్యలను ప్రజాదర్బార్ అప్లికేషన్‌లో స్పష్టంగా వ్రాసుకొని రావాలి. సంబంధిత పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలి. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.కావున ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పక పాల్గొనవలసిందిగా మనవి.

## చౌడేపల్లిషిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు



**చౌడేపల్లి ఏప్రిల్ 16 మనం న్యూస్ :** స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకుడు పృథ్వి నవీన్ ఆధ్వర్యంలో ఉదయాన్నే శిరిడి సాయిబాబాకు విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు ముఖ్యంగా పాలాభిషేకం భక్తులను అలరించింది ఉదయము సాయంత్రము కాకడ హారతి వంటి కార్యక్రమాలు జరిగాయి షిరిడి సాయిబాబా కమిటీ సభ్యులు ఉభయ దారులు భక్తులకు స్వామివారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు

## వినాయక స్వామిని దర్శించుకున్న అపోలో హాస్పిటల్ చైర్మన్ ప్రతాప్ సి రెడ్డి



**పూతలపట్టు కాణిపాకం ఏప్రిల్ 16 మనం న్యూస్ :** శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయకస్వామివారిని అపోలో హాస్పిటల్స్ చైర్మన్ ప్రతాప్ సి రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని గురువారం దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ గారు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

## ఆకివీడు శ్రీ రామాలయంకు చంద్రరాజు విరాళం.



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16,మనం న్యూస్ న్యూస్** , పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు శ్రీరామలయం దేవస్థానంనకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు సూచనతో శ్రీకాళహస్తి ప్రముఖ పారిశ్రామికవేత్త , క్షత్రియ సంక్షేమ సంఘం నేత కీర్తిపాటి చంద్రరాజు 10 లక్షలు విలువ చేసే కలప విరాళంగా అందజేశారు . ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు చంద్రరాజును అభినందించారు.

## పార్టి నమ్మకాన్ని వమ్ముచేయను తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటా

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు- గొల్ల నరసింహ యాదవ్**



**తిరుపతి ఏప్రిల్ 16 మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి , టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకం పట్ల గొల్ల నరసింహ యాదవ్ ధన్యవాదాలు తెలియజేశారు. నాడు ఎన్టీ రామారావు నుంచి నేడు చంద్రబాబు నాయుడు, లోకేష్,వరకు తెలుగుదేశం పార్టీలో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. పార్టీ పొలిట్ బ్యూరోలో,రాష్ట్ర స్థాయి కమిటీలలో అధిక ప్రాధాన్యత బీసీలకు ఇచ్చారని పేర్కొన్నారు.గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అన్న నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పుడు పేదల ఆకలిని తీర్చడానికి కిలో రెండు రూపాయలకే బియ్యం ఇచ్చాడని,దాని కొనసాగింపుగా ఇప్పుడు ఉచిత బియ్యం చంద్రబాబు నాయుడు,లోకేష్ ఇస్తున్నారన్నారు.గతంలో ఎన్టీ రామారావు అధిక సంఖ్యలో బీసీలకు ఎమ్మెల్యే సీట్లు,ఎంపీ సీట్లు, ఎంపీటీసీలు,జడ్పీటీసీలు, సర్పంచి పదవులు,అధిక మొత్తంలో ఇచ్చి, బీసీలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.అంతటి ఘన చరిత్ర కలిగిన వ్యక్తిగా అయన నిలిచారని,ఇప్పుడు కార్యకర్తలే నాయకుడు అనే నినాదంతో నారా లోకేష్ కమిటీలో సీనియర్స్ కి, జూనియర్స్ కి, పార్టీకి కష్టపడే ప్రతి ఒక్కరికి పదవులు ఇస్తున్నారని చెప్పారు. నరసింహ యాదవ్ మాట్లాడుతూ కీర్తిశేషులు డాక్టర్ ఎన్టీఆర్ అభిమానిగా ఉంటూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావము నుండి రాజకీయ ప్రవేశం చేశానన్నారు. 1982 నుంచి 83 వరకు ఎన్టీఆర్ యువసేనలో పనిచేయడం,తిరుపతి పట్టణ కమిటీ తెలుగు యువత సభ్యునిగా,టిడిపి19వ వార్డు తిరుపతి అధ్యక్షునిగా, కార్యవర్గ సభ్యునిగా, తిరుపతి శాసనసభ నియోజకవర్గ ఎన్నికల కమిటీ సభ్యునిగా పనిచేశానని చెప్పారు.ఇవే కాకుండా టిడిపి పార్టీ అడహాక్ కమిటీ సభ్యునిగా,1993 నుండి 94 వరకు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశానని,1996 తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రచార కమిటీ సభ్యునిగా ఉన్నానన్నారు.నాలుగు సంవత్సరాల పాటు తిరుపతి అర్బన్ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గా పనిచేయడం,1998 నుండి 2001 వరకు తిరుపతి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ గా,2003 నుంచి 2006 వరకు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా రెండు పర్యాయాలు పనిచేశానన్నారు.2007లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా మొదటి అవకాశం కలిగిందని, రెండవసారి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా నియమించడం, 2007 నుండి 2015 వరకు 8 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా చేశానన్నారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా,చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా 2017 నుండి 2019 వరకు తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా చేయడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. 2020 నుండి 2025 సుమారు 5 సంవత్సరాలు తిరుపతి పార్లమెంటు అధ్యక్షులుగా కొనసాగానని అన్నారు.ఆంధ్ర రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ గా కొనసాగుతున్న సందర్భంలోనే,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియామకం చేయడం గర్వంగా ఉందని పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ లో భాగంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ కమిటీ పైన అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని మంచి పద్ధతి కాదని మీ పార్టీ వ్యవహారాలు చూసుకుంటే బాగుంటుందని మోహిత్ కు హితవు పలికారు.మీ పాలనలో మొత్తం అవినీతిమయం జరిగిందని, నెయ్యి కల్తీ నుంచి లిక్కర్ స్కామ్ వరకు అన్ని మీవే అని గుర్తు చేశారు.మా పార్టీ వ్యవహారాలలో మీ ప్రమేయం ఎందుకని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ గురించి అవాకులు చవాకులు మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## శ్రీసోమేశ్వర స్వామి కుంబాభిషేకంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు.



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16,మనం న్యూస్,** శ్రీకాళహస్తి మండలం వెలంపాడు గ్రామంలో శ్రీ సోమేశ్వర స్వామి పున ప్రతిష్ట మహా కుంభాభిషేకం మహోత్సవం వేడుకగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్సి వి నాయుడు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వారికి గ్రామ పెద్దలు,గ్రామస్థులు పెద్దఎత్తున ఆహ్వానం పలికి సోమేశ్వర స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మునికృష్ణమనాయుడు, పెంచల్ రెడ్డి, మల్లికార్జున నాయుడు, అమర్నాథ్, అనంత్, చెంచయ్య, హేమంతు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అంజూరు సుధాకర్, జి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ ను ప్రారంభించిన బొజ్జల బృందమ్మ.




**శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 16,మనం న్యూస్.** మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి జ్ఞాపకార్థం ,అయన జన్మదినం సందర్భంగా కాపుగున్నేరి మాజీ సర్పంచ్ జగదీశ్వర రెడ్డి ,కాపుగున్నేరి, ఇసుకగుంటల వద్ద నిర్మించిన బస్సు షెల్టర్ లను , బొజ్జల బృందమ్మ గురువారం ప్రారంభించారు.కార్యక్రమానికి శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, చెంచయ్య నాయుడు ,మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్ ,పి ఏ సి చైర్మన్ బత్తిరెడ్డి , సీనియర్ నాయకులు జగన్నాధం నాయుడు ,యూనిట్ ఇంచార్జులు దామోదర్ రెడ్డి , శ్రీనివాసులు ,బూత్ ఇంచార్జిజూలు సుదర్శన్ రెడ్డి , శివకుమార్ రమేష్ నాయుడు , బాలాజీ నాయుడు ,కుమార స్వామి గ్రామస్థులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తి లో బీజేపీ ర్యాలీ




**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16,మనం న్యూస్.** చట్ట సభలలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీ కి మద్దతుగా గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. దశాబ్దాల కాలం నుండి వేచి చూస్తున్న మహిళలకు చట్టసభలలో 33% రిజర్వేషన్లు కల్పించి వారి ప్రాముఖ్యతను, అభివృద్ధిని కాంక్షిస్తూ ఉభయ పార్లమెంటు సభలలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెడుతున్న సందర్భంగా నరేంద్ర మోడీ గకి మద్దతుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి పట్టణంలోని బేరి వారి మండపం నుండి నాలుగు వీధులలో నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు, ఎన్డీఏ కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కండ్రిగ ఉమ, చాగణం శైలజ, ఉమా సింగ్, అంకమ్మ, మహిళలు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు..

## మాకు రాజకీయానికి ఎలాంటి సంబంధం లేదు

**పై అధికారుల ఆదేశాల మేరకే కార్యక్రమం జరుపుతాం. సిడిపిఓ నిర్మల:!**

**(మనం న్యూస్ కు స్పందన)**

**పూతలపట్టు ఏప్రిల్ 16 మనం న్యూస్ :** రాజకీయ నాయకులకు మాకు ఎలాంటి సంబంధం లేదని పై అధికారుల ఆదేశాలకు మేరకే 8వ పోషణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సిడిపిఓ నిర్మల తెలిపారు ఉపయోగం లేని 8వ పోషణ పక్వాడ కార్యక్రమం అని బుధవారం మనం దినపత్రికలో ప్రచురితమైంది ఈ వార్తకు స్పందించిన సిటిపిఓ నిర్మల మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 9వ తేదీ నుంచి 23తేదీ వరకు పక్షోత్సవం కార్యక్రమం జరుగుతున్నట్లు అని తెలిపారు అంగన్వాడికి సంబంధించి పిల్లలు తల్లిదండ్రులు సమావేశానికి తల్లులందరికి 3 సంవత్సరాల పిల్లలకు వేద అభివృద్ధి పోషణకు సంబంధించి సూచనలు ఇచ్చామన్నారు అందులో ఎలాంటి రాజకీయ అండదండలో ప్రేమే లేదని మా అధికారుల సూచనలు మేరకే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## విలువల విద్యలో మిట్స్‌కు జాతీయ స్థాయిలో గౌరవం

**హ్యూమన్ వ్యాల్యూస్ నోడల్ సెంటర్‌గా మిట్స్**

**ఛాన్స్ లర్ విజయ భాస్కర చౌదరి హర్షం**



**కురబలకోట, ఏప్రిల్ 16, మనం న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ మరో ప్రతిష్టాత్మక గౌరవాన్ని సొంతం చేసుకుంది. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి న్యూ ఢిల్లీ వారు 202527 సంవత్సరాల కాలానికి “యూనివర్సల్ హ్యూమన్ వ్యాల్యూస్ (సార్వత్రిక మానవ విలువలు)” కార్యక్రమం అమలుకు మిట్స్‌ను నోడల్ సెంటర్‌గా గుర్తించినట్లు వీసీ యువరాజ్ తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విలువల ఆధారిత విద్యా విధానం, సమాజ సేవా దృక్పథం పెంపొందించడం వంటి అంశాల్లో మిట్స్ యూనివర్సిటీ చూపుతున్న నిరంతర కృషిని గుర్తించి ఈ గౌరవ గుర్తింపు ధ్రువపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.సార్వత్రిక మానవ విలువలను విద్యా వ్యవస్థలో సమన్వయం చేయడం, ఇతర విద్యాసంస్థలకు కూడా ఈ విలువలను విస్తరించడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం, సామాజిక బాధ్యతల పట్ల విద్యార్థులు, అధ్యాపకులను ప్రోత్సహించడం వంటి అంశాలు ఈ గుర్తింపుకు ప్రధాన కారణమయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ & ఛాన్సలర్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ప్రో ఛాన్సలర్ యెన్. ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ళ యూహెచ్‌వీ సెల్ సభ్యులు అధ్యాపకులను అభినందించారు. విలువలతో కూడిన విద్యను ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం మిట్స్ యూనివర్సిటీకి మరో మైలురాయిగా నిలిచింది.

## రేణిగుంట మండలంలో ఘనంగా రీ-సర్వే గ్రామసభలు

**తహాశీల్దార్ జి. శ్యామ్ ప్రసాద్....**




**రేణిగుంట మనం ఏప్రిల్ 16 :** తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలోని కొత్తపాలెం, జి.పాలెం, అత్తూరు రెవెన్యూ గ్రామాలలో తహసీల్దార్ జి. శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన రీ సర్వే గ్రామసభలు నిర్వహించారు. ఈ సభల్లో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ దిలీప్, మండల సర్వేయర్ కరుణాకర్, వీఆర్వోలు మరియు రైతులు పాల్గొన్నారు. రీ సర్వే ప్రక్రియలో భాగంగా రైతులకు ముందుగా నోటీసులు అందజేస్తామని, పట్టాదారు మరణిస్తే వారి వారసులు పాస్ పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. పాస్ పుస్తకాల్లోని సర్వే నంబరు, విస్తీర్ణం, పేరు, కులం, మొబైల్ నంబర్ వంటి తప్పులను సవరించుకోవచ్చని సూచించారు.ముఖ్యంగా రైతులు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని, దాని ఆధారంగానే క్యూఆర్ కోడ్ మరియు ఎఫ్.ఎం.బి సౌకర్యంతో కూడిన కొత్త పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా గూగుల్ మ్యాప్ సహాయంతో పొలం సరిహద్దులను సులభంగా గుర్తించవచ్చని వివరించారు. రైతులందరూ రీ సర్వేలో పాల్గొని, వివరాల నమోదు కోసం గ్రామ వీఆర్వోల వాట్సాప్ గ్రూపుల్లో చేరాలని అధికారులు కోరారు.

## జిల్లా ప్రజా రవాణా అధికారిని ఘనంగా సత్కరించిన స్టార్ కృష్ణ!....



**రేణిగుంట మనం ఏప్రిల్ 16 :** తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి జగదీష్ ను ఏపీ పిటిడి బహుజన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ తిరుపతిలోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఆర్.ఎం.కార్యాలయ ఆవరణలో ఘనంగా జరిపించడం ఆర్. ఎం.జగదీష్ అంకిత భావం ఎంతో కీలకమని స్టార్ కృష్ణ సంతోషం వ్యక్తం చేసి, డాక్టర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చలపతి, రాజశేఖర్, గురుమూర్తి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ భోజన దాతలు వసంతాల రాజా, వినోద్ రెడ్డి



**పీలేరు ఏప్రిల్ 16 మనం న్యూస్ :** ఒక్కరోజు అన్నా క్యాంటీన్ పేదవారికి భోజనానికి అయ్యే ఖర్చును టిడిపి పీలేరు నియోజకవర్గ బీసీ నాయకులు వసంతాల రాజా వినోద్ రెడ్డిలు గురువారం సుమారు 400 మందికి అల్పాహారం భోజనానికి అయ్యే ఖర్చు విరాళంగా వితరణ చేసి స్వయంగా పేదవారికి అల్పాహారం భోజనం వడ్డించారు ఈ సందర్భంగా అన్నదాతలు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు ఏ ఉద్దేశంతో అయితే పేదవారికి కడుపునిండా అన్నం పెట్టాలని అనుకున్నారో ఆ సంకల్పాన్ని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ప్రారంభించి పేదవారి కడుపు నింపుతున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ఈరోజు అన్నదానానికి విరాళం ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు వసంతాల రాజా వినోద్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి ఖాదర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఇంటి నుంచే ప్రారంభమయ్యే ధర్మం సమాజానికి శాశ్వత దిక్సూచి

**సత్యం, దయ, క్షమ జీవన మార్గదర్శకాలు**

**నిత్య జీవితంలో ధర్మాచరణం ప్రతి ఒక్కరి కర్తవ్యం**

**తల్లిని గౌరవించడం నేర్చుకోవాలి అదే నిజమైన సంస్కారం**

**ధర్మాన్ని కాపాడితే దేవుడు మన వెంట ఉంటాడు**

**శ్రీవేంకటేశ్వరుడు కరుణామయుడు: బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు**







**తిరుపతి(టిటిడి), ఏప్రిల్ 16,మనం న్యూస్:**నిత్య జీవితంలో సత్యం, దయ, క్షమ వంటి సద్గుణాలను ఆచరించడం ద్వారా మనిషి జీవితం సార్థకమవుతుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తెలిపారు.టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ధార్మికోపన్యాస కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా "నిత్య జీవితంలో ధర్మాచరణం" అనే అంశంపై ఉపన్యసించిన ఆయన, కాలానుగుణంగా ధర్మంలో మార్పులు వచ్చినా సత్యం ఎప్పటికీ నిలకడగా ఉంటుందని తెలిపారు. సత్యం, అహింస, దయ, క్షమ, సహనం వంటి గుణాలు ధర్మానికి మూలాధారాలని, ఇవే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని చెప్పారు.ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ భగవంతుని సాన్నిధ్యం తప్పక ఉంటుందని, శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని వివరించారు.ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో ధర్మాచరణకు పెద్దపీట వేయాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను గౌరవించడం, గురువులను స్మరించడం, పెద్దలను ఆదరించడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం మన బాధ్యత అని చెప్పారు. సనాతన ధర్మంలో తల్లికి అత్యున్నత స్థానం ఉందని, తల్లిని ప్రేమగా చూసుకోవడం, సేవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని వివరించారు.అలాగే గోసేవ సనాతన ధర్మానికి ప్రాణస్వరూపం అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ గోవులను సంరక్షించి సేవించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ధర్మాచరణలో ఓర్పు ముఖ్యమైన గుణమని, ఓర్పును మించిన ధర్మం లేదని చెప్పారు. శ్రీవేంకటేశ్వర స్వామివారు క్షమాగుణంతో భక్తులపై అపార కరుణ చూపుతున్నారని పేర్కొన్నారు.ధర్మబద్ధమైన జీవన విధానం ద్వారా వ్యక్తిగత శాంతి, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సత్యం, దయ, క్షమ వంటి విలువలను ఆచరిస్తూ జీవించడమే నిజమైన భగవద్భక్తి అని పిలుపునిచ్చారు.

చాగంటి వారి ఉపన్యాసాన్ని వినేందుకు విచ్చేసిన భక్తులతో మహతి కళాక్షేత్రం కిక్కిరిసిపోయింది. ఆయన అందించిన ఆధ్యాత్మిక సందేశాలు శ్రోతలను ఆలోచనలో ముంచెత్తి, భక్తి భావాన్ని పెంపొందించాయి.సమాజంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. వేదాలు, ఉపనిషత్తులు, వేదాంగాల సారాంశాన్ని ప్రజలకు సులభంగా అందిస్తూ విలువలను పెంపొందించాలని చెప్పారు.

టీటీడీ భక్తులకు నిరంతర సేవలు అందిస్తూ, ప్రతి రోజూ ఎందరో భక్తులకు అన్నప్రదాలు న్నట్లు తెలిపారు. "భక్తుల సేవే భగవంతుడి సేవ" అనే భావంతో పనిచేస్తున్న టీటీడీ ఇలాంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక ఉపశమనాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.అనంతరం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ని టిటిడి అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో ( వైద్యం, విద్య) డా.ఎ.శరత్, సివిఎస్వో కేవీ మురళీకృష్ణ ఘనంగా సత్కరించింది స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జేఈవో (విద్య, ఆరోగ్యం) డా. ఎ.శరత్, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, సిపిఆర్ఓ డాక్టర్ టి. రవి, డిపిపి అదనపు కార్యదర్శి కళ్యాణి, డిప్యూటీ ఈవోలు గోవింద రాజన్,ఆనందరాజు, పలువురు అధికారులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఈట్ స్ట్రీట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్, కమిషనర్

**ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేశాం. ఎమ్మెల్యే ఆరణి.**

**ప్రజలు, యాత్రికుల అనుకూలంగా ఉంటుంది. కలెక్టర్ వెంకటేశ్వర్లు.**

**నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా చర్యలు. కమిషనర్ ఎన్. మౌర్య**









**తిరుపతి టౌన్, ఏప్రిల్ 16, మనం న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈట్ స్ట్రీట్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, కమిషనర్ ఎన్.మౌర్య గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు కోటి అరవై మూడు లక్షల రూపాయల నిధులతో 14 కంటైనర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని రకాల ఆహార పదార్థాలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చామని ఆయన తెలిపారు. స్థానికులు , భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తిరుపతిలో ప్రజలకు, యాత్రికులకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా ఈట్ స్ట్రీట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రుచి, నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు 24 గంటలు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. కుటుంబం మొత్తం సరదాగా ఇక్కడకు వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా నేషనల్ హెల్త్ మిషన్, నగరపాలక సంస్థ నిధులతో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. నాణ్యత, శుభ్రతతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా కంటైనర్లు ఏర్పాటు చేశామని ఆమె చెప్పారు. మే 1వ తేదీ నుండి అన్ని దుకాణాలు అందుబాటులోకి వస్తాయని ఆమె తెలిపారు. నగర ప్రజలతో పాటు యాత్రికులు వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, మాజీ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికృష్ణ, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ మోసాల నివారణపై బ్యాంకర్ల పాత్ర, వర్క్‌షాప్ నిర్వహణ

**- డిజిటల్ అరెస్ట్, సైబర్ మోసాలపై జిల్లా ఎస్పీ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన.**

**- నేటి హైటెక్ మోసాలపై జాగ్రత్తలు, నివారణ చర్యలపై చర్చ.**


**- పోలీస్‌బ్యాంకింగ్ వ్యవస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలన్న సూచనలు.**

**- వినియోగదారుల ఆర్థిక భద్రతపై ప్రత్యేక దృష్టి.**

**- బ్యాంకర్లు, పోలీసుల సమన్వయంతో సైబర్ నేరాలపై సమర్థవంతమైన చర్యలు.**

**- వినియోగదారుల భద్రత కోసం అవగాహన పెంపు పై చర్చలు.**

**- సైబర్ మోసాల నివారణలో బ్యాంకింగ్ రంగం కీలక బాధ్యతలపై దృష్టి.**



తిరుపతి, ఏప్రిల్ 16, మనం న్యూస్: తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "సైబర్ మోసాల నివారణలో బ్యాంకర్ల పాత్ర" అనే అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్‌ను 16.04.2026 తేదీన మధ్యాహ్నం 03:00 గంటలకు తిరుపతిలోని నూతన జిల్లా పోలీస్ కార్యాలయం (ఖూా) కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు.- ఈ సమావేశంలో బ్యాంకింగ్ రంగానికి చెందిన అధికారులతో కలిసి సైబర్ మోసాలను ఎలా గుర్తించాలి, వాటిని ఎలా అడ్డుకోవాలి, బాధితులకు త్వరితగతిన సహాయం అందించే విధానాలపై చర్చలు జరిగింది అలాగే, పోలీస్ శాఖ మరియు బ్యాంకింగ్ వ్యవస్థ మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించడం వంటి అంశాలపై, ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు విస్తరిస్తున్న నేపథ్యంలో, బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉన్నదని ఈ వర్క్‌షాప్ ద్వారా సంబంధిత బ్యాంకు అధికారులతో చర్చించడం జరిగింది.- తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ అరెస్ట్, సైబర్ మోసాల నివారణపై బ్యాంక్ అధికారులతో ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది ఈ సమావేశంలో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్ బ్యాంక్ అధికారులను ఉద్దేశించి ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై సమగ్రంగా మాట్లాడారు. - ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, ఇటీవల "డిజిటల్ అరెస్ట్" పేరుతో జరుగుతున్న మోసాలు, ఫేక్ కాల్స్, ఫిషింగ్ లింక్స్, ఖూా మోసాలు వంటి హైటెక్ నేరాల పట్ల బ్యాంక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా నేషనల్, ఇంటర్నేషనల్ కాల్స్ ద్వారా బాధితులను మోసం చేసే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, అనుమానాస్పద లావాదేవీలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, బ్యాంక్ అధికారులు మరియు పోలీస్ శాఖ మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, సైబర్ నేరాల విచారణలో వేగవంతమైన సమాచార మార్పిడి, ఖాతాల ఫ్రీజింగ్, బాధితులకు తక్షణ సహాయం అందించడం వంటి అంశాల్లో పరస్పర సహకారం అవసరమని స్పష్టం చేశారు.ద వినియోగదారుల ఆర్థిక భద్రతను కాపాడటం బ్యాంకింగ్ వ్యవస్థ యొక్క ముఖ్య బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా మోసాలను ముందుగానే అరికట్టవచ్చని ఎస్పీ సూచించారు. ఈ సమావేశం ద్వారా సైబర్ నేరాల నియంత్రణలో పోలీస్ మరియు బ్యాంక్ అధికారుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ బ్యాంకు అధికారులతో ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో హైటెక్ సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరాన్ని వివరించడంతో పాటు, ఖూా మోసాలు, ఫిషింగ్ కాల్స్, ఫేక్ లింక్స్, నేషనల్ మరియు ఇంటర్నేషనల్ కాల్స్ ద్వారా జరిగే బ్యాంక్ ఫ్రాడ్‌లపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినియోగదారుల ఖాతాల భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, అనుమానాస్పద లావాదేవీలను వెంటనే గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాల్సిన బాధ్యత బ్యాంక్ అధికారులపై ఉందని తెలిపారు. ఖాతాదారులకు అవగాహన కల్పించడం ద్వారా ఈ రకమైన మోసాలను ముందుగానే అరికట్టవచ్చని చెప్పారు. ఇకపై సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి పోలీస్ శాఖ మరియు బ్యాంకింగ్ వ్యవస్థ మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వేగవంతమైన స్పందన, సమాచారం పంచుకోవడం, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ద్వారా సైబర్ మోసాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. అనంతరం, సైబర్ నిపుణుడు ఐ.ఎల్. నరసింహారావు వారు(హైదరాబాద్) కూడా జూమ్ ద్వారా మాట్లాడి, ప్రస్తుత కాలంలో పెరుగుతున్న డిజిటల్ అరెస్ట్, ఫిషింగ్, ఖూా మోసాలపై బ్యాంక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవడం, బాధితులకు తక్షణ సహాయం అందించడం ముఖ్యమని తెలిపారు. పోలీస్‌బ్యాంకింగ్ సమన్వయం ద్వారా సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన), రవిమనోహర చారి (శాంతిభద్రతలు), ఐ. రామకృష్ణ (తిరుమల), ఏ. శ్రీనివాసులు (క్రైమ్స్), ఎస్బీ డీఎస్పీ శ్రీమతి గీతా కుమారి , జి.వి.రవికుమార్ (బ్యాకింగ్) మరియు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా డ్రోన్ నిఘాతో భద్రతా వలయం బలోపేతం చేస్తున్న జిల్లా పోలీసులు





**తిరుపతి, ఏప్రిల్ 16, మనం న్యూస్:** జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో సంబంధిత సబ్-డివిజన్ డి.ఎస్పీల ఆధ్వర్యంలో డ్రోన్లతో, చిత్తూరు జిల్లా అంతటా నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించి, సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డు కట్టు వేస్తున్న చిత్తూరు జిల్లా పోలీసులు.జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను కాపాడడంలో భాగంగా, చిత్తూరు పోలీసులు ఆధునిక డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ముఖ్యంగా నిర్మానుష్య ప్రాంతాలు, పాడుబడిన భవనాలు, బహిరంగ ప్రదేశాలు వంటి నేరాలకు అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట, చైన్ స్నాచింగ్, దొంగతనాలు, ఈవ్ టీజింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, వాటిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. నేర నియంత్రణలో భాగంగా క్రైమ్ ప్రోన్ ఏరియాలపై 24 గంటల పర్యవేక్షణ జరుగుతోంది.ఇందులో బాగంగా బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఐదుగిరిని గుర్తించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని వారిని అదుపులోనికి తీసుకొని సంబందిత చట్ట పరమైన చర్యలు చేపట్టడం జరిగింది.కావున ఎవరైన చట్ట వ్యతిరేక మరియు క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పోలీసుల హెచ్చరికలు జారీ చేసారు.

# పాతికేళ్ల క్రితమే చంద్రబాబు ప్రలోభాలను చెవిరెడ్డి తిరస్కరించారు

**చెవిరెడ్డి రక్తంలోనే లాయల్టీ ఉంది.. ఆయన నరాల్లో ధైర్యం ఉంది**

**చంద్రగిరిపై నిజంగా నీకు ప్రేమ వుంటే రా పోటీ చేద్దాం**

**కాణిపాకంలో ప్రమాణం చేయగలరా..?**

**అవినీతి మరకలతో అల్లాడుతున్న మీరా మా కుటుంబం గురించి మాట్లాడేది**

**మంత్రి నారా లోకేష్ ఆరోపణలపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఘాటు విమర్శలు**



**తిరుపతి ఏప్రిల్ 16 మనం న్యూస్:** పాతికేళ్ల క్రితం చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్నపుడు 27 ఏళ్ల వయస్సులో తిరుపతి జడ్పీటీసీగా గెలిచిన చెవిరెడ్డిని టీడీపీలోకి వస్తే రెండు కోట్లు ఇస్తాం.జడ్పీ వైస్ ఛైర్మన్ పదవి ఇస్తామని ఆనాటి టీడీపీ మంత్రుల ద్వారా ప్రలోభపెట్టారు.. రూ.2 కోట్లు కాదు రూ.20 కోట్లు ఇచ్చినా, ముఖ్యమంత్రి పదవే రాసిస్తానన్నా తాను వైఎస్ఆర్ కుటుంబంతోనే వుంటానని చెవిరెడ్డి తిరస్కరించిన వాస్తవాన్ని ఇప్పుడున్న సీనియర్ తెలుగుదేశం నాయకులను అడిగితే తెలుస్తుంది..అంత ఎందుకు మీ నాన్న చంద్రబాబును అడిగినా చెవిరెడ్డికి వైఎస్ఆర్ కుటుంబంతో వున్న నిబద్ధత గురించి చెబుతారు.. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఎన్ని ప్రలోభాలు పెట్టినా చెవిరెడ్డి ఏమాత్రం లొంగని వ్యక్తిత్వాన్ని 2001 సెప్టెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్వయంగా మాట్లాడిన మాటలు అసెంబ్లీ రికార్డుల్లో నేటికీ పదిలమై వుంటాయి.. అది చెవిరెడ్డికి వైఎస్ఆర్ కుటుంబంతో వున్న లాయల్టీ." అంటూ చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మంత్రి నారాలోకేష్ చేసిన ఆరోపణలపై ఘాటుగా సమాధానం చెప్పారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూతురును ఇచ్చి వివాహం చేసిన మామకు చంద్రబాబునాయుడు వెన్ను పోటు పొడిచి అతని పార్టీని, పదవిని లాక్కుంటే, నారా లోకేష్ కుటుంబ సభ్యుల సహకారంతో టార్చర్ పెట్టి ఆయన పదవిని, పార్టీని లాక్కునేప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నారా లోకేష్ నాయకత్వంపైన చంద్రబాబుకే నమ్మకం లేదని, ఆయనకే కాదు ఆ పార్టీలో ఏ ఒక్కరికీ ఆయనపైనా, ఆయన నాయకత్వంపైన నమ్మకం లేదన్నారు. నారా లోకేష్ ఎప్పుడు తన పదవి లాక్కుంటారోనన్న ఆందోళనతో చంద్రబాబు అనారోగ్యం పాలవుతున్నట్టున్నారని విమర్శించారు. టీడీపీలో కార్యదర్శిగా కూడా సరిపోని నారా లోకేష్ కార్యనిర్వహణ అధ్యక్షుడిగా పదవిని బలవంతంగా లాక్కున్నట్టు ఆ పార్టీలో వున్న సీనియర్లు బహిరంగంగా చెబుతున్నట్టు ఆరోపించారు. అలా జరగడం ఆ పార్టీ చేసుకున్న ఖర్మని, నైతికంగా ఆ పార్టీ ఆ స్థాయికి దిగజారిపోయిందన్నారు. చంద్రబాబు విద్యార్థిగా వున్నపుడే తన తాత సుబ్రమణ్యంరెడ్డి అలియాస్ మణిరెడ్డి విద్యార్థి సంఘం తరపున చంద్ర బాబుకు కూడా నాయకుడిగా వున్నారని, ఆ విషయం చంద్రబాబును చెబుతారన్నారు. అవినీతి గురించి నారా లోకేష్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుందని, ఈ ప్రభుత్వంలో మీరు చేస్తున్న విచ్చలవిడి అవినీతిపై ఒక సామాన్యుడు విచారణ చేసినా సరే జీవితకాలం జైలు శిక్ష పడుతుందన్నారు. చంద్రగిరి అభివృద్ధి గురించి మాట్లాడాలంటే నారా లోకేష్ సొంత ఊరు నారావారిపల్లి గ్రామాన్ని కూడా చెవిరెడ్డి హయాంలో రూ.2 కోట్లతో అభివృద్ధి చేశారని, ఆ ఊరికి చెవిరెడ్డి అభివృద్ధి చేసేంత వరకు వాళ్లు ఏమీ చేయలేదన్న వాస్తవాన్ని ఆ గ్రామంలో ఎవ్వరిని అడిగినా, చివరకు నారా లోకేష్ దాయాదులను అడిగినా చెబుతారన్నారు. భగవంతుడు అంటే మీకు భయం, భక్తి రెండూ లేవు.. కనుకనే దేవుడు లడ్డు, వస్త్రాలను కూడా రాజకీయాలకు వాడుకుంటారని, తమ కుటుంబానికి దేవుడు అంటే భయం, భక్తి వున్నాయని, అందుకే దేవుడిని రాజకీయాలకు వాడుకునేంత ధైర్యం తాము చేయబోమన్నారు.

**ఆరోపణలపై ప్రమాణం చేయగలరా..?:** తన తండ్రి చెవిరెడ్డిపైన లిక్కర్ స్కాంలో రూ.600 కోట్లు సంపాదించారని నారా లోకేష్ చేసిన అసత్యపు ఆరోపణలపై ఆయన కాణిపాకంలో ప్రమాణం చేయగలరా..?ని ప్రశ్నించారు. ఆయన చేసిన ఆరోపణలు అబద్ధాలు, అసత్యాలని ప్రమాణం చేసే ధమ్ము, ధైర్యం, నిజాయతీ మాకు ఉందన్నారు. నారా లోకేష్ చేసిన ఆరోపణల్లో నిజము, నిజాయతీ వుంటే ధైర్యంగా కాణిపాకంకు వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. అసత్యపు ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టలేరని, నిజానికి ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న భూ ఆక్రమణల్లో రూ.900కోట్లు సంపాదిస్తే అందులో 60శాతం చినబాబు (నారా లోకేష్)కు ఇచ్చినట్టు టీడీపీ వాళ్లే చెబుతున్నారని ఆరోపించారు.

చంద్రగిరిని వదిలి ఎందుకు పారిపోయారు ?చంద్రగిరితో తమ కుటుంబానికి సెంటిమెంట్ ఉందన్న నారా లోకేష్ మాటలపై స్పందించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నిజంగా అంత సెంటిమెంట్ వుంటే వాళ్ల నాన్న చంద్రబాబు నాయుడు చంద్రగిరిని వదిలేసి కుప్పంకు ఎందుకు వెళ్లారు.. ఆయన ఎందుకు మంగళగిరికి పారిపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదని, చంద్రగిరితో సెంటిమెంట్ వుందంటున్న నారా లోకేష్ ఎక్కడో ఎందుకు పోటీ చేయడం చంద్రగిరి నియోజకవర్గం నుంచే పోటీ చేయచ్చుకదా..? తనతో పాటు ఆయన కూడా చంద్రగిరికి చెందిన వారే కనుక 2029 ఎన్నికల్లో చంద్రగిరిలో పోటీ చేయడానికి సిద్ధమా..? అని ప్రశ్నించారు. ఆ ఎన్నికలు ఈవిఎంలు కాకుండా బ్యాలెట్‌తో జరిగితే నారా లోకేష్‌పై తాను అఖండ మెజారిటీతో గెలుస్తానని, అలా గెలవని పక్షంలో తనతో పాటు తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటామని, ఒక వేళ నారా లోకేష్ చంద్రగిరిలో ఓడిపోతే వాళ్ల నాన్నతో పాటు ఆయన కూడా రాజకీయ సన్యాసం పుచ్చుకోగలరా ? అని ప్రశ్నించారు. మీ సొంత ఊరిలోనే వైఎస్ఆర్‌సీపీ గెలిచిందిబ్యాలెట్‌తో ఎన్నికలు జరిగితే నారా లోకేష్ సొంత ఊరు నారావారిపల్లిలో వైఎస్ఆర్‌సీపీ ఎంపీటీసీ గెలిచారని, ఇప్పటికీ వైఎస్ఆర్‌సీపీకి చెందిన వ్యక్తే ఆ ఊరి ఎంపీటీసీ అన్న విషయం ఆయన మరచిపోవద్దన్నారు. నారా లోకేష్ ఏ ఎన్నికలలో ఎక్కడా నిలబడాలన్నా ఆయన గెలుపుకు జనసేనాని పవన్ కల్యాణ్, పెద్దన్న పాత్ర పోషించే బీజేపీ, సహకారం, చిన్నన్నలుగా చెప్పుకునే వేమూరి రాధాకృష్ణ, చెరుకూరి కిరణ్‌లు తమ పత్రికలతో అందించే ప్రచారం కావాలన్నారు. అంత మంది ఆయన వెంట వుంటే తప్ప ఆయన ముందుకు వెళ్లలేరని, తమకు ఎవ్వరి మద్దతు, సహాయం, సహకారం, ప్రచారం అవసరం లేదని, తమ నాయకుడు ఒక్క జగన్మోహన్‌రెడ్డి వుంటే చాలునన్నారు. అభివృద్ధి, ప్రజల కష్టాల గురించి ఏం తెలుసు..? 16ఏళ్లకు కాలేజీ ఎన్నికల్లో విద్యార్థి నాయకుడిగా, 18ఏళ్లకు జిల్లా వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా, 21 ఏళ్లకు ఎంపీటీసీగా గెలిచి రాష్ట్రంలోనే అతి పెద్దదైన ఒక లక్షా అరవై వేల ఓట్లు కలిగిన తిరుపతి ఎంపీపీగా పనిచేశానని, 23ఏళ్లకు తుడా ఛైర్మన్‌గా, టీటీడీ పాలక మండలి సభ్యులుగా, 25 ఏళ్లకు ఎమ్మెల్యేగా పోటీ చేసిన తాను క్షేత్ర స్థాయి నుంచి రాజకీయాల్లోకి వచ్చానని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. దొడ్డిదారిన రాజకీయాల్లోకి వచ్చిన నారా లోకేష్‌కు ప్రజల కష్టసుఖాల గురించి, చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి గురించి ఏం తెలుసునని ప్రశ్నించారు. చివరగా ఎన్నికలకు ముందు, తరువాత ఎన్ని ఆరోపణలు చేసినా తాము ఎక్కడా పట్టించుకోలేదన్నారు. దానికి కారణం అతనికి పెద్దరిక ఆలోచనలు లేవని, అసలు హుందాతనమే లేదని, ఆయన చెవిలో ఎవ్వరు ఏదిచెబితే అది మాట్లాడే చిల్లర రాజకీయం చేసే మనస్తత్వం కలిగిన వ్యక్తి కనుకనే వదిలేశామన్నారు. అయితే శృతి మించి అసత్యపు ఆరోపణలు చేస్తున్నపుడు సమాధానం చెప్పాల్సిన అవసరం తమపై ఉందన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర నాయకులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, భానుకుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, దామినేటి కేశవులు, శంకరానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా ఫ్రాడ్స్ పై అవగాహన




**తిరుపతి, ఏప్రిల్ 16, మనం న్యూస్:** తిరుపతి జిల్లా: రాష్ట్ర డీజీపీ హరీష్ గుప్తా ఐపీఎస్., ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ మండల/గ్రామ స్థాయిలో మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనే ఆదేశామేరకు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపిఎస్, వారి సూచనలతో మహిళల భద్రత, అవగాహన పెంపొందించుటకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరంలోని ఎంజీఎం కళ్యాణ మండపంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. మహిళా డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో, సీఐ తమిళ్ అహ్మద్ గారి సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్యంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సామాజిక నేరాలపై మహిళలకు సవివరంగా అవగాహన కల్పించబడింది. అలాగే మహిళలు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, అప్రమత్తతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తదనుగుణంగా, ఈరోజు తిరుపతి నగరంలోని ఎంజీఎం కళ్యాణ మండపంలో మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మహిళా డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో, సీఐ తమిమ్ అహ్మద్ సమన్వయంతో జరిగింది. ఈ సందర్భంగా నేటి సమాజంలో పెరుగుతున్న వివిధ రకాల నేరాలపై, ముఖ్యంగా సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా ఫ్రాడ్స్ వంటి అంశాలపై అధికారులు సవివరంగా వివరించారు. మోసగాళ్ల పద్ధతులు, వారు ఉపయోగించే కొత్త ట్రిక్స్ గురించి తెలియజేసి, వాటి నుండి ఎలా రక్షించుకోవాలో సూచనలు ఇచ్చారు. అలాగే మహిళలు మరియు ప్రజలు వ్యక్తిగత భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపరిచితులపై నమ్మకం ఉంచకుండా ఉండడం, అనుమానాస్పద కాల్స్ మరియు ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు సమగ్ర అవగాహన కల్పించబడింది.